# ష్...

ముచ్చర్ల రజనీ శకుంతల





ష్...

కోపం, భయం, అసహనం కలగలిసిన గొంతుతో శబ్దం చేశాడు గోడమీద కనిపిస్తోన్న బల్లిని చూసి సంఘమిత్ర. ఆ బల్లి అతని అరుపునకు గోడకు అతుక్కుపోయింది, అచ్చు బ...ల్లి...లా...నే!

సంఘమిత్ర మొహమంతా చెమట. అతనిప్పుడు వాం...ప...యి...ర్ హౌస్‌లో ఉన్నాడు.



## లాలూ ఎవరు?

బీహార్ ముఖ్యమంత్రి రబ్రీదేవి పాత్రలో ఐశ్వర్య నటిస్తోంది. గతంలో 'రుడాలి' సినిమా తీసి స్క్రీన్‌పై డింపుల్ కపాడియాని బాగా ఏడ్పించిన కల్పనా లజ్మీ ఈ సినిమాకు డైరెక్టర్. సినిమా పేరు 'సింహాసన్'. సుకుమారమైన అమ్మాయి పాత్రల్లో నటించే ఐశ్వర్య... పిల్లల తల్లిగా ఎలా నటిస్తుందో తెరపై చూడాల్సిందే. ఇంతకీ లాలూ పాత్ర ఎవరే స్టారో ఇంకా తేల లేదు.

సిటీకి నూట ముప్ఫయి కిలోమీటర్ల దూరంలో వున్న దట్టమైన అడవి మధ్యలో ప్రపంచానికి తెలియని అతి శిథిలమైన వాంపయిర్ హౌస్ అది.

మూడు వందల సంవత్సరాల క్రితం దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన ఒక మంత్రగాడు స్వయంగా నిర్మించుకున్న ''వాం...ప...యి...ర్ హౌస్...'' అది. అతని నాసికా పుటాలకు గబ్బిలాల వాసన తగులుతోంది. రిస్ట్‌వాచీ వంక చూడ్డానికి కూడా భయపడుతున్నాడు. పట్టపగలు చీకటిగా వుండే ఆ శిథిల భవనంలో, అర్ధరాత్రయితే వేరే చెప్పాలా...

క్యాండిల్ వెలుతురులో పన్నెండు గంటలను సూచిస్తోంది రిస్ట్‌వాచీ... దూరం నుంచీ ఓ గబ్బిలం తన వంకే తీక్షణంగా చూస్తోన్న ఫీలింగ్ కలిగింది సంఘమిత్రకు.

పన్నెండు గంటల క్రితం జరిగిన సంఘటన అతనికి గుర్తుకు వస్తోంది.

సరిగ్గా పన్నెండు గంటల క్రితం...

అదిగో... కనుచూపు మేరలో కనిపించేదే 'వాంపయిర్ హౌస్' చెప్పాడు దివాకర్.

చీకట్లో కొరివి దెయ్యంలా వుంది... నలుపు రంగులో వున్న ఆ భవనం ఎప్పుడు కూలిపోతుందా? ... అన్నట్టుంది.

సంఘమిత్ర ఓసారి ఆ భవనం వైపు చూసి అన్నాడు ''మిస్టర్ కృష్ణమూర్తీ... నీకు ఆ భవనాన్ని చూస్తే ఏమనిపిస్తుంది?'' కృష్ణమూర్తికి దైవభక్తి, దెయ్యాల పట్ల భయమూ రెండూ ఎక్కువే... ''నేను దాని గురించి కామెంటే చేయను... మనం మాట్లాడే మాటలు ఆ శిథిల భవనంలో వున్న వాంపయిర్స్ వింటే...?'' భయంగా, లోగొంతుకతో అన్నాడు కృష్ణమూర్తి.

నవ్వి అన్నాడు సంఘమిత్ర ''వింటే ఏమవుతుంది?'కృష్ణమూర్తి యిల్లు వెతుక్కుంటూ వస్తాయా?''

''సంఘమిత్ర.... దెయ్యాలను తేలిగ్గా తీసిపారేయకు.. దెయ్యాల మీద పరిశోధనలు చేయడం, అవి లేవు.. అని వాదించడం నీకు అలవాటూ, వృత్తీ అయితే అవ్వొచ్చు.. అలా అని మా నమ్మకాలను కాదనకు... అయినా ఓసారి అందులో గడిపివస్తే తెలుస్తుంది...'' వెటకారంగా అన్నాడు దివాకర్.

''వ్వా...ట్.. నేనా.. అందులో గడిపి రావాలా.. ఓయస్...'' భుజాలు ష్రగ్‌చేస్తూ అన్నాడు.

ఒక్క క్షణం నిశ్శబ్దం... ''ఏంటీ.. నువ్వెళ్తావా! మనం ఇక్కడి వరకూ వచ్చి సాహసం చేశాం... ఆ భవనంలో ఒక రాత్రంతా గడపడం అంటే.. వాంపయిర్స్‌తో సహవాసం చేయడమే... తెల్లారేసరికి శవమైపోతావ్...'' కృష్ణమూర్తి భయంగా అన్నాడు.

''నాకలాంటి భయాలేం లేవు... మీకన్నా నాకే ఆ వాంపయిర్ హౌస్ గురించి తెలుసు... మూడు వందల సంవత్సరాల క్రితం దక్షిణాఫ్రికా నుంచి వచ్చిన బెలెన్ అనే దక్షిణాఫ్రికాలోని ఓ ఆటవిక తెగకు చెందిన క్షుద్రోపాసకుడు ఇక్కడికి వచ్చి, క్షుద్రోపాసనకు అనుకూలంగా వుండే భవనాన్ని క్షుద్రశక్తులకు అనుకూలంగా, వాస్తు విరుద్ధంగా తనే స్వయంగా పదేళ్ళపాటు శ్రమపడి నిర్మించుకున్నాడు. ఆ భవనంలోని నేల మాళిగలో క్షుద్రోపాసనతో వాంపయిర్‌గా... అంటే రక్తపిశాచిగా మారి జనాన్ని తన ప్రపంచంలోకి ఆహ్వానించేవాడు. నేల మాళిగలో చనిపోయిన వ్యక్తుల మృతదేహాలను సమాధి చేసి క్షుద్రపూజలు నిర్వహించేవాడు. ఈ విషయం బయటకు పొక్కి జనం తిరగబడ్డంతో ఇదే భవనంలో 'ఉరి' పోసుకుని మరణించాడు.

జనం భయంతో భవనాన్ని అలానే వదిలేశారు. అప్పట్నుంచీ పాడుబడిపోయింది. బయట ప్రపంచానికి తెలియకుండా పోయింది... అప్పట్నుంచీ దానికి వాంపయిర్ హౌస్ అని పేరొచ్చింది.

''మైగాడ్... ఇంత చరిత్ర వుందా... అయితే మనం వెంటనే వెనక్కి వెళ్దాం'' కృష్ణమూర్తి అన్నాడు.

పగలబడి నవ్వి అన్నాడు సంఘమిత్ర ''ఇదంతా నాకు తెలిసిన కథే అన్నాను గానీ, నిజమైన కథ అన్లేదుగా... అదిగో పులి అంటే, ఇదిగో తోక అనే జనం.. ఏదో పాడుబడ్డ భవనాన్ని చూసి జనం రకరకాలుగా కథలు చెబుతారు. వాంపయిర్ అనే వాడొకడు రాజు అని కథల్లో వుంది.... వాంపయిర్ అంటే గబ్బిలం అనే అర్థం కూడా వుంది... ఎవరో వదిలేసిన భవనం గురించి భయాలెందుకు.. ఏమీ కాదు.. మనం ఈ రాత్రి ఆ భవనంలో గడుపుదాం..''

''వద్దు.. అలాంటి రిస్కులు వద్దు... వెనక్కి వెళ్దాం...'' కృష్ణమూర్తి అన్నాడు.

''నీకు అంత ధైర్యం వుంటే ఈ రాత్రి అంతా ఆ వాంపయిర్ హౌస్‌లో వుండు... రేపు ఉదయం వచ్చి నిన్ను కలుస్తాం.. నువ్వు బ్రతికుంటే, నువ్వే గెలిచినట్టు.. హెవెన్ బార్‌లో గ్రాండ్ పార్టీ యిస్తాం..'' దివాకర్ చెప్పాడు.

''రైట్... హెవెన్ బార్‌లో ఎందుకు... వాంపయిర్ హౌస్‌లోనే గ్రాండ్ పార్టీ చేసుకుందాం'' చెప్పాడు సంఘమిత్ర.

కృష్ణమూర్తి వీళ్ళిద్దరివైపూ చూస్తున్నాడు.

అలా పందెం మొదలైంది. సంఘమిత్ర ఆ రాత్రంతా వాంపయిర్ హౌస్‌లో వుండేట్టు...ఉదయమే వచ్చి సంఘమిత్రను వాళ్ళు కలిసేట్టు.

మధ్యాహ్నం ఆ భవనంలోకి ప్రవేశించాడు సంఘమిత్ర. దుమ్ము, ధూళి పట్టి వుంది.. లోపలికి అడుగుపెట్టగానే ఆదోమాదిరి వాసన... గోడల మీద వెలిసిపోయిన తైలవర్ణ చిత్రాలు.. ఒక్కక్షణం అతడ్ని భయం చుట్టుముట్టింది.

వాక్‌మన్ పెట్టుకుని పాటలు వింటూ, కాసేపు మందుకొడుతూ గడిపాడు. రాత్రి వరకూ అలా

గడిచింది. రాత్రి కాగానే భయం మొదలైంది... ఇంట్లో కూచోని పరిశోధన చేయడం వేరు... ఇలా ఓ దెయ్యాల కొంపగా పేరుపడ్డ వాంపయిర్ హౌస్‌లో గడపడం వేరు.

ఉదయం నుంచీ వాక్‌మన్‌లో పాటలు వినడం వలన బోర్ కొట్టింది... అయినా తప్పదు... చల్లగాలి రివ్వున అతడి శరీరాన్ని తాకింది. వాక్‌మన్ ఆన్ చేశాడు. .. టేప్ తిరుగుతోన్న శబ్దం రావడం లేదు... కానీ అస్పష్టమైన శబ్దాలు... ఆ శబ్దాలు క్యాసెట్‌లోనివి కాదు... తనకు తెలుసు... అడుగుల శబ్దాలు... ఎవరివో అడుగులు... వెంటనే చెవులకున్న హియర్ ఫోన్స్ తీశాడు... ఏ శబ్దమూ లేదు... మళ్ళా హియర్‌ఫోన్స్ పెట్టుకున్నాడు.

ఏవో శబ్దాలు.. నేల మాళిగ నుంచి ఎవరివో ఏడుపులు... సంఘమిత్ర చెవులు రిక్కించాడు.. ఒక్కో అడుగు వేస్తుంటే రీసౌండ్ వస్తోంది... కాళ్ళకింద అదోరకం శబ్దం. ఆగి, క్యాండిల్ వెలుతురులో పరిశీలించాడు. చెక్క లాంటిది కాళ్ళకు తగిలింది. మెల్లిగా ఆ చెక్క తొలగించాడు. నేల మాళిగలోకి మెట్లున్నాయి.

అతని గుండె కొట్టుకోవడానికి మొరాయిస్తోంది. క్యాండిల్ వెలుతురుని, నేలమాళిగ లోపలివైపు పెట్టాడు... ఓ వ్యక్తి మోకాళ్ళమీద తలపెట్టి ఏడుస్తోంది. వెంట్రుకలు విరబోసుకుని వుంది.... సినిమాల్లో అయితే ఇలాంటి సీను చూడగానే అతను నవ్వుకునేవాడు. చిత్రంగా ఇప్పుడతనికి భయం వేస్తోంది.

అప్పుడే వెనకనుంచి ఎవరో వస్తున్న శబ్దం... తన మీదకి వంగినట్టు... తన భుజం మీద చేయివేసినట్టు... చిన్న ఉలికిపాటు.. భయం.. జలదరింపు.. అతని చేతిలోని క్యాండిల్ చేయి జారింది... ఏడుస్తోన్న వ్యక్తిమీద పడింది. క్యాండిల్ ఆరిపోయింది... చీకటి...

గిరుక్కున వెనుతిరిగాడు సంఘమిత్ర.. ఏమీ కనిపించడం లేదు.. ఎవరో నేలమాళిగలో నుంచి, నిచ్చెన మెట్లు ఎక్కి పైకి వస్తున్నట్టు.. భయంగా ముందుకు పరుగెత్తాడు.. పారిపోతే... అవును.. పారిపోవాలి.. కానీ ఎలా...? తనే బయట్నుంచి తాళం వేసుకుని, తన ఫ్రెండ్స్‌ని వెళ్ళిపొమ్మని, మరుసటిరోజు ఉదయం వరకూ రావద్దని చెప్పాడు.

తూలి కిందపడిపోయాడు సంఘమిత్ర. అతని చేతికి చల్లగా తగిలింది... చేత్తో తనకు తగిలిన దానిని స్పృశిస్తుంటే, అది వస్తువు కాదని, ఓ మనిషి శరీరం అని తెలుస్తోంది స్పర్శ ద్వారా... చల్లగా.. మంచుకన్నా చల్లగా.. అతనికి శరీరంలో రక్తం వేగంగా పంప్ అవుతోన్న ఫీలింగ్.

అరవడానికి అతని గొంతు సహకరించడం లేదు. ఆ భవనంలో తనకు తెలియకుండా వున్న శవం ఎవరిది? శవం చాలా రోజులుగా వుంటే వాసన వేయాలే... ఇప్పుడు ఏం అవుతుంది? సిగరెట్ లైటర్ కోసం అతని చేతులు ప్యాంట్ జేబులోకి వెళ్ళాయి. సిగరెట్ లైటర్‌ని బయటకు తీశాయి. వణుకుతోన్న చేతులతో సిగరెట్ లైటర్ వెలిగించాడు.

ఆ వెలుతురులో, ఎదురుగా ఓ వ్యక్తి... దాదాపు ఏడడుగుల వ్యక్తి.. సంఘమిత్రవైపే చూస్తూ వున్నాడు. అతని మొహం వెండిపూత పూసినట్టు వుంది. అతను నోరు తెరిచాడు.... సంఘమిత్రను తనకు దగ్గరగా లాక్కున్నాడు.

భయంతో గట్టిగా కళ్లు మూసుకుని చేతిలోని సిగరెట్ లైటర్‌ని వదిలేశాడు. సిగరెట్ లైటర్ కిందపడి ఆరిపోయింది. పెద్దగా కేకవేశాడు సంఘమిత్ర..

* * *


ఉలిక్కిపడి కళ్లు తెరిచాడు సంఘమిత్ర.

ఎదురుగా కృష్ణమూర్తి, దివాకర్.

''కంగ్రాట్స్‌రా... నువ్వే గెలిచావు... రాత్రంతా ఎంత భయప

**అప్పుడే వెనకనుంచి ఎవరో వస్తున్న శబ్దం... తన మీదకి వంగినట్టు... తన భుజం మీద చేయివేసి నట్టు... చిన్న ఉలికిపాటు.. భయం.. జలదరింపు.. అతని చేతిలోని క్యాండిల్ చేయి జారింది... ఏడుస్తోన్న వ్యక్తిమీద పడింది. క్యాండిల్ ఆరిపోయింది... చీకటి...**

# కేవలం ఆడవాళ్ళే బరువెక్కువగా ఎందుకు పెరుగుతారు ?




డా॥ వి. రవీంద్రనాథ్ రెడ్డి, M.B.B.S., F.R.S.H
Member-American Society of Bariatric Physicians

ఇది కేవలం అపోహ. మగ, ఆడ ఇద్దరిలోనూ అధిక బరువు సమస్య ఉంటుంది. తేడా ఏమిటంటే టౌన్లలో, పట్టణాలలో ఉండే జనాభాను పరిగణలోకి తీసుకుంటే అందులో 40 నుంచి 48 శాతం స్త్రీలు, 35 నుంచి 38 శాతం పురుషులు బరువెక్కువగా ఉండడం చూస్తూ ఉంటాము.

వంగవారిలో బరువు పెరిగేందుకు కారణాలు ముఖ్యంగా రెండు. మొదటిది వారు తమ శరీరపు అవసరానికంటే ఎక్కువ కాలరీల ఆహారం తీసుకోవడం, రెండవది వారి శారీరక శ్రమ రానురాను తగ్గిపోవడం.

స్త్రీలలో బరువు పెరిగేందుకు పైన చెప్పిన కారణాలే కాకుండా మరికొన్ని ఉన్నాయి.

అంతవరకూ తూనీగలా అటూ, ఇటూ పరిగెడుతూ ఉండే అమ్మాయి కాస్తా, 12 నుంచి 14 సం॥లలోపు పీరియడ్స్ రావడం మెుదలయ్యే సరికి శరీరంలో వచ్చే ఫిజియోలాజికల్ మార్పుల వల్ల, హార్మోన్స్ ప్రభావం వల్ల బరువు పెరగడం జరుగుతుంది. ఈ మార్పులవల్ల శరీరంలో ఛాతిపైనా, కటి భాగంలోనూ కొవ్వు జమ కావడం మొదలయ్యి, అమ్మాయి కాస్తా స్త్రీ రూపాన్ని సంతరించుకోవడం సహజం. ఈ రకంగా కొంత వరకు బరువు పెరగడం (అమ్మాయి ఆహారపు అలవాట్లలో ఏ రకమైన మార్పు లేకపోయినా) సహజం. వీటితో బాటు తల్లిదండ్రులు ఆ అమ్మాయి ఆక్టివిటీస్‌ను కట్టడి చేయడం, లేదా అమ్మాయి అవసరం ఉన్నదానికంటే ఎక్కువ ఆహారం తీసుకున్న పక్షంలో మరింత బరువు పెరిగి ముమ్ముందు అధిక బరువుకు పునాది వేయడం ఖాయం.

ఇక ఇంటర్మీడియెట్ రాగానే అమ్మాయి, ఆమె తల్లిదండ్రులు అందరూ కేవలం ట్యూషన్లు, కాలేజీ, ఎంసెట్‌పై ఎక్కువ ధ్యాస మరల్చడం వల్ల అమ్మాయి కేవలం పుస్తకాలు, తీరిక ఉన్నపుడు టీ.వి.కి పరిమితం కావడం వల్ల బరువు పెరగడం జరుగుతుంది. ఇంటర్మీడియెట్ స్టేజ్‌లో ఉన్న అమ్మాయిలు బరువు పెరిగేందుకు ముఖ్య కారణం ఇదే. ఇక కాలేజీకి వచ్చిన తర్వాత కూడా ఇదే లైఫ్ స్టైల్ కంటిన్యూ కావడంవల్ల బరువు మరింత పెరుగుతుంది.

ఇక అమ్మాయికి పెళ్ళయిన తర్వాత హనీమూన్‌కు వెళ్ళడం, ఆ సమయంలో కూడా పెళ్ళిలో ఉండే మాధుర్యపు తొలిమెట్లు ఎక్కుతున్నపుడు కూడా అబ్బాయికానీ, అమ్మాయికానీ ఆహారం విషయంలో ఏ మాత్రం ధ్యాస లేకుండా తమదైన ప్రేమ లోకంలో మునిగిపోవడం, ఏది అందుబాటులో ఉంటే అది తినేయడం వల్ల బరువు పెరగడం జరుగుతుంది. హనీమూన్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత వారి స్నేహితులు, బంధువులు ఇచ్చే పార్టీల వల్ల ఏం జరుగుతుందో చెప్పనక్కర లేదనుకుంటాను.

కొందరు పెళ్ళయిన అమ్మాయిలు, ఫ్యామిలీ ప్లానింగ్ కొరకు పిల్స్ వాడినపుడు కూడా బరువు పెరిగే అవకాశం ఉంది. ఈ విధంగా బరువు పెరుగుతుందని గమనించిన అమ్మాయిలు, ఆ పిల్స్ మానేసి ఫ్యామిలీ ప్లానింగ్‌కు వేరే పద్ధతులను అవలంబించడం చేస్తే బరువు పెరగదు. పిల్లలు కలగడం కూడా పోస్ట్‌పోన్ చేసుకోవచ్చు.

ఇక స్త్రీ గర్భం ధరించినపుడు, డెలివరీ టైం వరకు 13 నుంచి 14 కిలోల బరువు పెరగడం సహజం. డెలివరీ తర్వాత పుట్టిన బిడ్డ, ప్లాసెంటా, ఉమ్మనీరు శరీరంలో నుంచి వెళ్ళిపోయిన తర్వాత 4 నుంచి 5 కిలోల బరువు అలాగే ఉండిపోతుంది. కానీ ప్రెగ్నన్సీ సమయంలో అమ్మమ్మ గారు లేదా బామ్మగారి బలవంతం వల్ల అవసరం ఉన్న దానికంటే ఎక్కువ ఆహారం, నెయ్యి, జీడిపప్పు, బాదం, పాలు తీసుకున్న పక్షంలో మరింత బరువు పెరిగే అవకాశం ఉంది.

ప్రెగ్నన్సీ సమయంలో మామూలు కంటే ఒక్క పెద్ద గ్లాసు చిక్కటిపాలు, డెలివరీ తర్వాత బిడ్డకు పాలిచ్చే సమయంలో రెండు గ్లాసుల పాలు తీసుకున్న పక్షంలో తల్లి అవసరం, బిడ్డ అవసరం తీరుతాయి. అంతేగాక అధిక బరువు బారిన పడకుండా కాపాడుకోవచ్చు.

ఇక 40 నుంచి 45 సంవత్సరాల వయస్సులో ఋతుక్రమం (మేనోపాజ్) ఆగిపోయే సమయంలో హార్మోన్స్ ఇంబాలెన్స్ వల్ల కూడా కొంత బరువు పెరిగే అవకాశం ఉంది.

ఇక పైన చెప్పిన పరిస్థితులే కాకుండా థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పనిచేయనపుడు (హైపోథైరాయిడిజం), పాలిసిస్టిక్ ఓవరీ డిసీజ్ వంటి హార్మోన్స్ సమస్యలు ఎదురయినపుడు కూడా స్త్రీలలో బరువు పెరిగే అవకాశాలుంటాయి. ఇవి స్త్రీలలో బరువు పెరగడానికి ముఖ్య కారణాలు.

ఇక బరువు పెరగకుండా ఎలా ఉండాలో, ఏం చేయాలో ముమ్ముందు సంచికలలో తెలుసుకుందాం.

**Himayathnagar :** 203, Sai Datta Arcade
Besides Mitra Agencies Maruti Show Room,
Himayathnagar, Hyderabad-500 029.
Ph : 5566 9595, 5561 5599, 2763 5522. www.clinic-2000.com

CLINIC 2000
*Makes the difference*



## చిన్ని చిన్ని ఆశ...

ఫోటోలో కనిపిస్తున్న ఈ అమ్మాయి పేరు కోయెల్ పురీ. మీడియా మొఘల్ అరుణ్‌పురీ కూతురు. లండన్‌కు చెందిన రాయల్ అకాడమీ ఆఫ్ డ్రమటిక్ ఆర్ట్స్ గ్రాడ్యుయెట్. కోయెల్‌కు సినిమాలంటే పిచ్చి ఇష్టం. అరుణ్‌పురీకి ముగ్గురు పిల్లలు. కోయెల్ చివరిది. పైవాళ్లిద్దరూ తండ్రి పత్రికలకు, టీవీ చానెల్‌కు సహకరిస్తున్నారు. కోయెల్‌మాత్రం బాలీవుడ్ చుట్టూ చక్కర్లు కొడుతోంది. ఎందుకిలా అంటే ఎందుకు కాకూడదు అని రెట్టిస్తుంది. సినిమాల్లో వేయడం నేరమేమీ కాదే అని వ్యాఖ్యానిస్తుంది. అసలిప్పుడు సినిమా పరిశ్రమ తీరుతెన్నులన్నీ మారిపోయాయికదా అని ప్రశ్నిస్తుంది. కోయెల్‌కు కమ్మర్షియల్, ఆర్ట్ ఫిలింస్...రెంటిమీద మంచి అభిప్రాయముంది. కానీ మొగ్గు మాత్రం మెయిన్‌స్ట్రీమ్ మీదే. మణిరత్నం సినిమాలో వేయాలని ఓ చిన్ని ఆశ...

డ్డామో.. పొద్దునే ఈ భవనం తాళం తీస్తుంటే వణుకు.. లక్కీగా తలుపు తీయగానే నువ్వు కనిపించావు.. ఉదయంపూట దెయ్యాలుండవు అనే ధైర్యంతో లోపలికి వచ్చాం'' దివాకర్ చెబుతుంటే సంఘమిత్ర వింటున్నాడు.

''ఒరే మిత్రా... నీకు రాత్రి భయం వేయలేదా? '' అడిగాడు కృష్ణమూర్తి.

'భయమా.. వేసింది...' తనలో తను గొణుక్కున్నట్టు అన్నాడు సంఘమిత్ర.

''పదరా.. ఇక్కడ వుండాలంటేనే భయంగా వుంది... నువ్వు గెలిచినందుకు నీకు గ్రాండ్‌గా పార్టీ యిస్తాం...'' అన్నాడు అక్కడ్నుంచి తొందరగా బయటపడాలనే ఆలోచనలో వున్న కృష్ణమూర్తి.

''ఈ రాత్రి ఇక్కడే పార్టీ చేసుకుందాం.. మన వాడు గెలిచాడు కాబట్టి వాంపయిర్స్ భయం, దెయ్యాల బెదురూ లేదు...'' దివాకర్ అన్నాడు.

''అవును.. ఇలాంటి వాతావరణం మనకు ఎక్కడా వుండదు..'' సంఘమిత్ర బలపరిచాడు.

''వద్దు... నాకు భయం...''

''మేము వున్నాంగా.. అయినా మనవాడు ఒక రాత్రి అంతా ఒంటరిగా వున్నాడు... పైగా వాంపయిర్స్, దెయ్యాలు లేవని నిరూపించాడు... మనకెందుకు భయం'' దివాకర్ నచ్చచెప్పాడు. అతికష్టమ్మీద ఓ.కె. అన్నాడు కృష్ణమూర్తి.

అదే అతను చివరిసారిగా చేసిన పొరపాటు.

* * *

డేటైం అంతా పేకాడుతూ గడిపారు.

రాత్రి మందుపార్టీ మొదలుపెట్టారు. మూడు.. నాలుగు.. అయిదు.. రౌండ్లు పూర్తయ్యాయి. ఆరో రౌండ్‌లో వున్నారు.

టైం అర్ధరాత్రి పన్నెండు గంటలు.

''ఒరే మిత్రా.. ఇప్పుడు చెప్పరా నీ అనుభవాలు.. నువ్వు గెలిచిన ఈ ఆనందాన్ని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుందాం... నాకు తెలుసు... నువ్వు రేపొద్దునే ప్రెస్‌మీట్ పెట్టి.. దెయ్యాల్లేవ్.. నేను వాంపయిర్ హౌస్‌కు వచ్చి, ఓ రాత్రంతా వుండి నిరూపించాను... అని చెబుతావు. బోల్డు పబ్లిసిటీ కదూ...'' కృష్ణమూర్తి మత్తు తలకెక్కి అంటున్నాడు. అయినా అతనిలో ఓ మూల భయం పీకుతూనే వుంది.

సంఘమిత్ర ముభావంగా వున్నాడు. అతని మొహం వెండిరంగు పూత పూసినట్టు అ..యి... పో... తోం... ది. అతడు తన మిత్రులవైపు చూశాడు.

''మీరు నన్ను క్షమించాలి.... మీరే గెలిచారు... నేను ఓడిపోయాను... నిన్న రాత్రే.. చ...చ్చి.. పో...యా...ను'' నెమ్మదిగా చెప్పాడు సంఘమిత్ర.

కృష్ణమూర్తికి మత్తు కిక్కు దిగింది. మొహమంతా చెమట్లు పట్టాయి. దివాకర్ వైపు చూశాడు భయంగా ఏంచేద్దామన్నట్టు. అప్పటికే దివాకర్ మొహం కూడా వెండిరంగులోకి మారుతోంది.

''మనిద్దర్నీ కృష్ణమూర్తి క్షమించాలి.. నేను నెలరోజుల క్రితమే ఓ అమ్మాయిని వెంటాడుతూ, కామంతో కళ్లు మూసుకుపోయి ఈ వాంపయిర్ హౌస్‌లోకి వచ్చాను. నిన్నరాత్రి నువ్వు నేలమాళిగలో చూసిన అమ్మాయే ఆ వాంపయిర్.. ఆ తర్వాత వాంపయిర్ ప్రపంచంలోకి నిన్ను ఆహ్వానించాను. ఇప్పుడిక కృష్ణమూర్తి వంతు...'' అన్నాడు కృష్ణమూర్తివైపు చూస్తూ దివాకర్.

ఆ భయంకరమైన నిశ్శబ్దంలో, పెద్ద కే...క ప్రతిధ్వనించింది. ఆ కేక కృష్ణమూర్తిది.

* * *

అశ్వత్థామా బెట్... నువ్వు ఆ వాంపయిర్ హౌస్‌లో ఓ రాత్రి అంతా వుండగలిగితే నీకు లక్ష రూపాయలిస్తాను'' అన్నాడు కృష్ణమూర్తి.

అశ్వత్థామ భుజాలు ఎగరవేసి, లక్ష రూపాయలా.. అయితే ఓ...కె.. .ఈ రాత్రే నేను ఆ వాంపయిర్ హౌస్‌లోకి వెళ్తాను'' హుషారుగా అన్నాడు.

కృష్ణమూర్తి, దివాకర్, సంఘమిత్ర ఒకరి మొహాలు మరొకరు చూసుకున్నారు.

* * *

అర్ధరాత్రి పన్నెండు గంటలు...

అశ్వత్థామ వాంపయిర్ హౌస్ వైపు వెళ్తున్నాడు. అందులో ఓ రాత్రంతా గడపడానికి, లక్ష రూపాయలు గెలవడానికి. కానీ... ష్....

★